ఆదిలాబాద్-మంచిర్యాల
సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
బుధవారం 13 నవంబర్ 2024 , పేజీలు 07

# 18 సం.లు నిండిన

## ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో

## వివరాలు నమోదు చేసుకోవాలి

◆ ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్



2 లో



2 లో

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య ● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# ఆరోగ్య పాఠశాల

## మనందరి బాధ్యత



- ❖ విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు
- ❖ ఆత్మ విశ్వాసం,సామాజిక నైపుణ్యాల పెంపు కోసం
- ❖ ఒక్కొక్క వారం ఒక్కొక్క అంశం
- ❖ జిల్లా పాలానాధికారి రాజర్షి షా

వివరాలు2లో

### తప్పులు లేని స్పష్టమైన

## ఓటరు జాబితా రూపొందించాలి

**- ఓటరు జాబితా పరిశీలకులు కె.సురేంద్ర మోహన్**

**ఆసిఫాబాద్ ప్రతినిది 12 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ఉమ్మడి జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు కె.సురేంద్ర మోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల




అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి,కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావులతో కలిసి ఎన్నికల అధికారులు,సహాయ ఓటరు నమోదు అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి తమ ఏజెంట్లను నియమించాలని, జాబితా రూపకల్పన పై అధికారుల సమన్వయంతో పని చేయాలని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా... మిగితా... 3లో

### పెంబి అడవుల్లో

## పెద్ద పులి సంచారం

- పంట పొలంలో కట్టేసి ఉన్న ఎద్దుపై దాడి
- మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అటవీ అధికారుల హెచ్చరిక

**పెంబి, నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని అంకెన గ్రామ పంచాయతీ పరిధి బుర్కా రేగడి గ్రామంలోని ఓ పంట పొలంలో కట్టేసి ఉంచిన ఎద్దుపై పెద్ద పులి దాడి చేసి చంపేయడం గ్రామస్థులను తీవ్ర ప్రజలను భయందోళన కు గురి చేసింది. రైతు బీమ్ రావు తన పంట పొలంలో కట్టేసి ఉంచిన ఎద్దును పులి చంపడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసాడు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని కోరుతునన్నాడు.పెంబి ఆడవల్లో పెద్ద పులి సంచరిస్తున్న వేళ కోరికంటి,తులసిపేట్,పసుపుల,పుల్గంపాండ్రి, తాటిగూడ, ఇటిక్యాల, లోతర్య,వేణునగర్ మందపెల్లి గ్రామాల ప్రజలు రాత్రి సమయంలో వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



### వైద్యులు, సూపర్ వైజర్లు

## సమయ పాలన పాటించాలి

⇔ గ్రామాలను సందర్శించి ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలి ⇔ వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు



2 లో

### వరి ధాన్యం కొనుగోలు

## ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

3 లో



## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకోవాలి

**- ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్**



**మంచిర్యాల ప్రతినిధి, 12నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

01-01-2025 నాటికి 18 సం.ఎల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ ఈ.ఆర్.ఓ.లు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, డి.చంద్రకళ లతో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు ఇది మంచి సమయమని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, స్పష్టమైన జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల సహకారం అవసరమని అన్నారు. జాబితాలో రెండు మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, వారాంతపు సమావేశాలు నిర్వహించి 2, 3 వారాలలో ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులపై విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని, నూతన ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, 18 సం.ఎలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో భాగంగా డిగ్రీ కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్లను నియమించి వారి ద్వారా ప్రచారం ముమ్మరం చేయాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీన విద్యాసంస్థల విద్యార్థులు, యువతతో 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని, స్వయం సహాయ సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించి, ఓటు అవశ్యకత, ఓటరు నమోదు, జాబితాలో మార్పులు ఇతర అంశాలపై ప్రజలకు వివరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్ ద్వారా 397 దరఖాస్తులు రాగా అన్నింటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలను ఈ నెల 28వ తేదీ వరకు తీసుకోవడం జరుగుతుందని, డిసెంబర్ 24వ తేదీ లోపు పరిష్కరించడం జరుగుతుందని, జనవరి 1, 2025న తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 6వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ముసాయిదా జాబితా ప్రకారం 3 లక్షల 23 వేల 278 మంది పురుషులు, 3 లక్షల 29 వేల 924 మంది మహిళలు, 45 మంది ఇతరులు, 39 మంది ఎన్.ఆర్.ఐ., 684 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు 747 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్.-2025 కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు, సుపర్ వైజర్లు సమయ పాలన పాటించాలి

**- గ్రామాలను సందర్శించి ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలి.**

**- వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు**



**బెల్లంపల్లి, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు సూపర్వైజర్లు విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు సోమవారం సాయంత్రం బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో, తాండూర్, తాళ్ల గురజాల, నెన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సుప్రవేజర్లు వైద్య సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల వివరాలు సేకరించాలని వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ,బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, నెలకొన్న సమస్యలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీడి రవికుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆసుపత్రిలో సిటిజన్ చార్ట్ మందుల వివరాలను చార్ట్ పై పెట్టాలని,ఆయుష్ మాన్ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు తెలుపాలన్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది స్పందించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో బెల్లంపల్లి డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అనిత, వైద్య అధికారులు డాక్టర్ ప్రసాద్, సీతారామరాజు, ప్రశాంతి, డిపిఓ కాంతారావు, ఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, పెద్ద సంఖ్యలో వైద్యులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య పాఠశాల మనందరి బాధ్యత

**- జిల్లా పాలానాధికారి రాజర్షి షా**



**ఆదిలాబాదు,12నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాల్లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసేందుకు అంతే కాకుండా,విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం,సామాజిక నైపుణ్యాలు పెంపొందించడం కోసం రూపొందించిన కార్యక్రమమే ఆరోగ్య పాఠశాల అని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.మంగళవారం రిమ్స్ ఆసుపత్రిలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో జిల్లా పాలనాధికారి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నవంబర్ 14 వ తేదీ నుండి అన్ని ఉన్నత పాఠశాలల్లో, కెజిబివి,ఇంటర్ కళాశాలల్లో ప్రారంభం కావడం జరుగుతుందని,ఒక్కో వారం ఒక్కో అంశాన్ని అమలు చేయనున్నారని,4 వారాల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత,ప్రతి మంగళవారం పోషకాహారం పై అవగాహన , ప్రతి బుధవారం ఒత్తిడి నివారించుకునే మార్గాలు, ప్రతి గురువారం డ్రగ్స్‌కు దూరంగా ఉండడం, ప్రతి శుక్రవారం కాలానుగత వ్యాధుల నివారణ, ప్రతి శనివారం వ్యక్తిత్వ వికాసం ఈ అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని తెలియజేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యా నైపుణ్యాలను సాధించగలరని అందుకోసం ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, డిహెచ్ఎంఓ. నరేందర్ రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, జిల్లా సంక్షేమ అధికారి సబిత, స్త్రీ శిశు సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవీందర్, ప్రధానోపాధ్యాయులు, నోడల్ ఉపాధ్యాయులు కెటిబిబి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, విషయ నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. లక్ష్మణ చందా మండలం పీచర గ్రామ కొనుగోలు కేంద్రంలో మంగళవారం సహకార శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఆయన సందర్శించారు. కేంద్రంలో రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను, మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సన్నరకం ధాన్యం ఇప్పటివరకు ఎంత పరిమాణంలో కొనుగోలు చేశారు, ఇంకా ఎంత పరిమాణంలో ధాన్యం కేంద్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులను అడిగితెలుసుకున్నారు.గన్ని బ్యాగ్స్,టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటదివెంట ధాన్యం కొనుగోళ్లు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు.అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ప్రతి ఎన్యుమరేటరు సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు తమ పరిధిలోని ఏ ఒక్క ఇంటిని విడిచి పెట్టకుండా సర్వే నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు గ్రామంలో సర్వే పూర్తిచేసిన కుటుంబ వివరాలు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు, గ్రామ జనాభా, గ్రామంలోని బ్లాకులు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. సర్వే లక్ష్యాలను ప్రజలకు వివరించాలన్నారు. అధికారులు అడిగిన అన్ని వివరాలు తెలియజేసి సర్వే విజయవంతానికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్న కళ్యాణి,డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, డీసీఓ కిరణ్ కుమార్, డీసీవో రాజమల్లు, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, ఎంపీడీఓ రాధ, రైతులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

### - ఓటరు జాబితా పరిశీలకులు కె.సురేంద్ర మోహన్

**మొదటి పేజీ తరువాయి...**

కృషి చేయాలని తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు నమోదుకు అర్హులని, పి.వి.టి.జి. గ్రామాలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, స్వీప్ కార్యక్రమాలలో భాగంగా కళాశాలలో అంబాసిడర్లను నియమించి ప్రచారం నిర్వహించాలని, గిరిజన ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, ఈనెల 28వ తేదీ వరకు ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 9, 10 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తుది ఓటరు జాబితాను జనవరి 6, 2025 రోజున ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మొదటిసారిగా జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన ఓటరు జాబితా పరిశీలకులకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య

**ఆదిలాబాదు టౌన్,12నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేను పరిశీలించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య మంగళవారం ఉట్నూర్ లోని దంతన్



పల్లి గ్రామం , అదిలాబాద్ లోని రిక్షా కాలనీ, ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ ల లో కొనసాగుతున్న సర్వే తీరును జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ట్రెయిని కలెక్టర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు, సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో ఆ ప్రాంత ప్రజలకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన అధార్, రేషన్ కార్డులు, ధరణీ పాస్ బుక్ పత్రాలతో సిద్ధంగా ఉండేలా వారికి తెలియజేయాలని తెలిపారు. ఫారం లో ఉన్న ప్రశ్నలకు ఎన్యుమరేటర్లు ప్రతి అంశాన్ని తప్పనిసరిగా నింపాలని సూచించారు. అంతకుముందు బీర్సాయి పేట్‌లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో 3 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు బీర్సాయి పేట్, దంతన్ పల్లి, శాంతి నగర్, ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమశాతం చూసుకోవాలని, నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో గన్ని సంచులు, టార్పాలిన్, తేమ యంత్రం, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి లబ్ది పొందాలని తెలిపారు. జీఓ నెం.27 ప్రకారం సన్న ధాన్యం రకానికి 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరుగుతుందని, వరి ధాన్యం ధర ఏ గ్రేడ్ రకానికి 2320, సాధారణ రకానికి 2300 రూపాయలు గా నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పకడ్బందీగా కోనుగోలు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డియం.సుధ, సివిల్ సప్లై అధికారి, డిఏఓ., తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,ఏపియం. తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం



కొనుగోలు ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి ఆమె సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేసిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని టార్పాలిన్లు, గన్ని బ్యాగులు, తేమ, తూకపు యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రైతులనుంచి ధాన్యం సేకరించిన వెంటనే రశీదు ఇచ్చి, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి మద్ధతు ధర, కంట్రోల్ రూమ్ నంబరు, తదితర వివరాలు తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలన్నారు. వరి ధాన్యాన్ని తీసుకువచ్చినప్పుడే రైతు వద్ద నుంచి ఆధార్, బ్యాంకు ఖాతా తదితర జీరాక్స్ కాపీలను తీసుకొని త్వరితగతిన వారి ఖాతాల్లో డబ్బులు జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డిలు, సీపీఓ జీవరత్నం, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, డీఎస్ఓ కిరణ్ కుమార్, డీసీఓ రాజమల్లు, ఏడీ మార్కెటింగ్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ డీఆర్డీఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,12నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో జిల్లాలోని కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 13, 27 వార్డులలో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టిన కుటుంబ సభ్యుల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్లలో పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని, నమూనాలో ఉన్న అన్ని అంశాలను పూరించాలని తెలిపారు. సర్వే నిర్వహించే ప్రాంతంలో ముందు రోజు సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్ష సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,12నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత



జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, బెల్లంపల్లి ఎ.ఆర్. ఎ.సి.పి. సుందర్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, రూట్ అధికారులతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-3 పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించాలని, గ్రూప్-3 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. 17వ తేదీన ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు, మధ్యాహ్నం 3 గం.ల నుండి 5.30 గం.ల వరకు, 18వ తేదీ ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 12.30గం.ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం పరీక్షకు ఉదయం 9.30 గం.లు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గం.ల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ముఖ్య పర్యవేక్షకులకు మాత్రమే మొబైల్ అనుమతి ఉంటుందని, ఎవరికీ ఉండదని, ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్. షీట్లు తరలించే రూట్లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, శాఖ అధికారులుగా తహశిల్దార్ / ఆపైన స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, పరీక్ష ముందురోజు పరీక్షా కేంద్రానికి సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, హాజరు పట్టికలు, ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్. షీట్లను పరిశీలకులు పర్యవేక్షించాలని తెలిపారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వకుండా ఏ అభ్యర్థి కూడా పరీక్ష కేంద్రం నుండి బయటకు వెళ్ళరాదని, ఒకవేళ వెళ్ళినట్లయితే అట్టి అభ్యర్థి ఓ.ఎం.ఆర్. షీట్ పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు. పరీక్ష రోజున ఉదయం 7 గం.లకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఆయా పరీక్షా కేంద్రాలకు సామాగ్రిని పంపిణీ చేయాలని, అభ్యర్థులు పాటించవలసిన నియమాలను హాల్ టిక్కెట్లపై కూడా ముద్రించడం జరిగిందని, అభ్యర్థులు ఈ నియమాలను తెలుసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, పరీక్ష హాజరయ్యే దివ్యాంగ అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్లో కేటాయించాలని తెలిపారు.

డి.సి.పి. మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో భాగంగా స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్. షీట్లు, సామాగ్రి తరలింపు ప్రక్రియ పోలీసు బందోబస్తు మధ్య జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించే సమయంలో చేపట్టే తనిఖీలలో భాగంగా మహిళలకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి వచ్చే అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు వారికి ఇచ్చిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని, ప్రహరీగోడకు సమీపంలో ఉన్న కిటికీలు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర సర్వే

### - ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఎ.ఎన్ రెడ్డి కాలోని, రాంనగర్ లలో సామాజిక,




ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే కోసం హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ సందర్భంగా ఇళ్లకు అతికించిన స్టిక్కర్లపై నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వే ఫారంలోని ప్రశ్నావళి ప్రకారం నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేశారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా?కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని సూచించారు. ప్రతీ ఎన్యూమరేటర్ రోజుకు సగటున కనీసం 15 ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ, సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. ప్రతీ ఎన్యుమరేటరు సమయానికి నిర్దేశించిన ఎన్యుమరేషన్ బ్లాకుల్లో సర్వేను చేపట్టాలన్నారు. సర్వే నిర్వహించే కుటుంబాల సభ్యులు ఎవరైనా అందుబాటులో లేనట్లయితే వారి గుర్తింపు పత్రాల ఆధారంగా వారి వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు పూర్తయిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పిడి సుభాష్, తహసీల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**సోన్,నవంబర్12 సూర్య మేజర్ న్యూస్:**

సమగ్ర కుల గణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జెడ్పి సీఈవో గోవింద్ సూచించారు. సోన్ మండల కేంద్రంలో సోమవారం సమగ్ర కుల గణన చేస్తున్న సిబ్బందిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమగ్ర కుల గణన చేసే సిబ్బందికి, వారు అడుగుతున్న వివరాలను తెలియ చేస్తూ సహకరించాలని సూచించారు. అలాగే సమగ్ర కుల గణన చేస్తున్న సిబ్బంది త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ప్రతి కుటుంబంలో అన్ని వివరాలు సక్రమంగా తెలుసుకొని రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కలీం, పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాసర ట్రిబుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### - వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

**నిర్మల్ నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

పిడిఎస్ యూ , ఎఐఎస్ఎఫ్ ,ఎస్ ఎఫ్ ఐ ఎఐఎ స్బి ,ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీపై శాఖపరమైన




చర్యలు తీసుకోవాలి.బాసర ట్రిబుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని విద్యార్థులకు బాసర ట్రిబుల్ ఐటీ లో కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాసర ట్రిబుల్ ఐటీ పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ట్రిబుల్ ఐటీ సమస్యల పైనా గోడ దూకి విద్యార్థి సమస్యలు తెలుసుకున్న ఇప్పటి ముఖ్యమంత్రి ఇప్పుడు ట్రిబుల్ ఐటీ సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు సింగారి వెంకటేష్ పీడీ ఎస్ యు జిల్లా అధ్యక్షులు. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కైలాస్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దిగంబర్ ఎఐఎస్ బి జిల్లా అధ్యక్షులు జవహర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

**సోన్,నవంబర్12 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్లో గల శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయ్యాడని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నరసయ్య తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య




(ఎస్ జి ఎఫ్ )ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా, తాళ్ళపేట్ లోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ఈనెల 11 వ తేదీ సోమవారం జరిగిన అండర్ 14 బాలుర వాలీబాల్ జోనల్ స్థాయి ఎంపిక పోటీలలో శ్రీ సాయి హై స్కూల్ వెల్మల్, బొప్పారం నుండి విద్యార్థి మొగ్గం సన్ని (9 వ తరగతి) చక్కటి క్రీడాప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాల హర్షనీయమని,భవిష్యత్ లో గొప్ప క్రీడా కారుడుగా ఎదగాలని,తల్లిదండ్రులకు,పాఠశాలకుమంచి పేరు తేవాలని కోరుకుంటూ పాఠశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ బైటిపెల్లి లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ని ఘనంగా సత్కరించి అభినందించారు.

## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీకి ఎంపిక

**నిర్మల్ నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి బి. కృష్ణ ఈ నెల 16,17 వ తేదీలలో మెదక్ జిల్లా చెగుంటలో జరిగే రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో భాగంగా వాలీ బాల్ ఆటకి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీమతి అనూష తెలియజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి అంబాజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనూష,పీడీ భూక్యా రమేష్, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థిని అభినందించడం జరిగింది.

## నిజాయితీ నీ చాటుకున్న సింగరేణి సివిల్ కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ స్థానిక ఆర్ కే సి ఓ ఏ క్లబ్ ఎదురుగా ఉన్న స్పెషల్ ఏ -17 క్వార్టర్ లో నివాసముంటున్న సింగరేణి అధికారి జయంత్ కుమార్ ఎస్ ఆర్ పి లో ఉన్న ఓపెన్ కాస్ట్ గనిలో అడిషనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు, మంగళవారం ఉదయం బి - జోన్ సివిక్ మెయింటెనెన్స్ లో భాగంగా తన ఇంటికి చెత్త తీసుకో వెళ్లడానికి వచ్చిన ట్రై సైకిల్ లో



చెత్తను వేయడం జరిగింది, పారవేసిన చెత్తలో సుమారు 40,000/- రూపాయలు విలువ గల 5 గ్రాముల బంగారు ఉంగరం పోయింది



ఇట్టి విషయం గ్రహించిన సదరు అధికారి సివిల్ సూపర్వైజర్ సదానందం కి ఫోన్ చేసి జరిగిన విషయం తెలియజేశారు, ఆయన వెంటనే స్పందించి చెత్త బండి కార్మికుడైన ఫతకాల శాంత్ కుమార్, ఇతర మహిళా కార్మికులు చెత్తను పారవేసిన దంపు యార్డ్ కాడ గంటసేపు చేత్తలో వెతకగా దొరికిన ఆ ఉంగరాన్ని అధికారి కుటుంబానికి అప్పగించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు, తమ పోగొట్టుకున్న ఉంగరాన్ని వెతికి అప్పగించిన బి జోన్ పారిశుద్ధ కార్మికుల్ని వారి సూపర్వైజర్కు ఆ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సేవాదళ్ ఉత్సవాలను విజయవంతం చెయ్యాలి

**ఉట్నూర్,12నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆసిఫాబాద్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు విలాస్ బానోత్ అధ్యక్షతన ఖానాపూర్ స్థానిక ఎమ్మెల్యే వేడమా బొజ్జు సమక్షంలో సేవాదళ్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఇంచార్జ్ నీలకంఠేశ్వర గౌడ్ మాట్లాడుతూ వచ్చే 20 తారీకు నాడు సేవాదళ్ ఏర్పాటై 100 సంవత్సరాలు అవుతున్నందున, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సేవాదళ్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు వచ్చి శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాదళ్ నిజమైన నికార్సైన పార్టీకి వెన్నుముక లాంటి కార్యకర్తలూ అని అన్నారు. 20 తారీకున జరిగే సంబరాలలో జిల్లాల వారీగా మండలాలు వారిగా ఇంచార్జను నియమించే బాధ్యత ఆసిఫాబాద్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు భానోత్ విలాస్ నాయక్ కి ఇవ్వడం జరిగింది.అత్యధిక మెజార్టీ ప్రజలను ఉత్సవాలకు తీసుకురావాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సేవా దళ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిపై దాడిని ఖండిస్తున్నాం

**తిర్యాణి,నవంబర్12, సూర్య మేజర్ న్యూస్**

వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బందిపై దాడిని ఖండిస్తూ మంగళవారం రోజున తాసిల్దార్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో



నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ. విధుల్లో ఉన్న కలెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బందిపై దాడి చేయడం అమానుషమని తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వంశీకృష్ణ ఆర్ ఐ రాజేష్ జూనియర్ అసిస్టెంట్ సాయి కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, బానేష్, గణేష్,సంపత్ ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణి మండల వ్యవసాయ శాఖ అధికారిగా వినయ్

**తిర్యాణి,నవంబర్12 ,సూర్య మేజర్ న్యూస్**



తిర్యాణి మండల వ్యవసాయ శాఖ అధికారిగా కె వినయ్ మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయం మరియు వ్యవసాయ ఆధారిత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా తమని సంప్రదించవచ్చు అని తెలిపారు.

## మహిళా ఉద్యోగుల కు కౌన్సిలింగ్

**శ్రీరాంపూర్, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్ ఆర్ పి ఓసి, ఎస్ఆర్పి1,3, గనులలో పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లకు ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం శ్రీధర్ రావు, ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఈ కౌన్సిలింగ్ కు 34 మంది బదిలీ వర్కర్లు,



జనరల్ మజ్దూర్లు, హాజరయ్యారు. మహిళలు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత, సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని మహిళా బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ పి అరవింద్ రావు, డీజీఎం ఐ ఈ డి చిరంజీవిలు, డివై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, ఎస్ ఆర్ పి ఓ సి గని మేనేజర్ బ్రహ్మాజీ, గని రక్షణాధికారి ఐ శ్రీనివాస్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణి మండలంలో పెయింటింగ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**తిర్యాణి నవంబర్ 12 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో మంగళవారం రోజున పెయింటింగ్ సంఘం ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు. అధ్యక్షునిగా చిలుక వినోద్ ఉపాధ్యక్షునిగా బూసి అరుణ్ గౌరవ అధ్యక్షునిగా నల్లూరు రాజు సభ్యులుగా పున్నం హరీష్ కుమార్,మెరుగురాకేష్, బూసి ప్రశాంత్, చిట్యాల అనిల్, ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.



## విద్యార్థులందరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాం పల్లి శాఖ వారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తీగల్పహాడ్ నందు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమం ( ఎఫ్ డి ఎల్ సి) ను మంగళవారం నిర్వహించినారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజరు నరసింహస్వామి మాట్లాడుతూ, పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరూ తప్పనిసరిగా బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలని అన్నారు. లేనివారికి తమ సీతారాంపల్లి శాఖ ద్వారా పొందవచ్చునని, భావి భారత పౌరులైన పిల్లలు అవినీతి



నిర్మూలనకు ఈ దశ నుంచే కట్టుబడి ఉండాలని, అందుకోసం ఏదైనా అవినీతి, ఏ వ్యవస్థలోనైనా జరిగినట్లు వారికి గాని, వారి తల్లిదండ్రులకు గాని తెలిసినప్పుడు, సంబంధించిన అధికారులకు దానిని తెలియజేయడం వలన, అవినీతి జరగకుండా ఆపే ఆస్కారం ఉంటుందని, తెలిపారు. అలాగే బ్యాంకు ద్వారా లభించే రుణ సౌకర్యము, ప్రభుత్వం ద్వారా అందించబడే అన్ని సౌకర్యాలను పొందవలెనని తెలిపారు. బ్యాంక్ ద్వారా అందించబడుతున్న పీఎం ఎస్బివై, పిఎం జె జె బి వై, ఇన్సూరెన్స్, అటల్ పెన్షన్ యోజన స్కీం లలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉండేలా, పిల్లలు తల్లిదండ్రులకు చెప్పాలని, తద్వారా భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను పొందుతారు. ఇంకా పిల్లల ఆన్లైన్ ఆటలాడినప్పుడు, ఓటీపీ లాంటివి అడుగుతారని, అటువంటివి చెప్పకూడదని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా, తాము జాగ్రత్తగా ఉంటూ, తమ తల్లిదండ్రులకు కూడా జాగ్రత్తలు చెప్పాలన్నారు. తమ గ్రామీణ బ్యాంకు ద్వారా ఇప్పటివరకు 104 కోట్ల రూపాయల రుణాలను వివిధ పథకాల కింద అర్హులైన ఖాతాదారులకు అందించడం జరిగిందని. పీఎం సురక్ష యోజన ద్వారా సంవత్సరానికి రూ 20 కట్టడం ద్వారా రెండు లక్షల ప్రమాద బీమా ఉంటుందని, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, మొదలగు చాలా పథకాల వలన ప్రయోజనాలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పిటి ఉపాధ్యాయులు చంద్రశేఖర్, అలాగే ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ స్వరూప, బ్యాంకు క్షేత్రాధికారి రవి, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్,సిబ్బంది పై దాడి చేసిన

# వారిని కఠినంగా శిక్షించాలి

### - ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్

**ముధోల్, నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టర్,సిబ్బంది పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఫార్మా విలేజికి ఎంపిక చేసిన గ్రామాలలో సోమవారం ప్రజాభిప్రాయానికి వెళ్లిన కలెక్టర్, తహసీల్దార్, రెవిన్యూ ఉద్యోగులపైన కొంతమంది అల్లరి మూకలు చేసిన దాడికి మంగళవారం ముధోల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్, రెవిన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విధినిర్వాహణ లో భాగంగా గ్రామసభకు వెళ్లిన అధికారులపై దాడిచేసిన దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విఠల్,జూనియర్ అసిస్టెంట్లు నరేష్, నవీన్,విఆర్ఏ సాయినాథ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థ రక్షణకై ఈ నెల14న రౌండ్ టేబుల్ సమావేశం

### - సిపిఐ(యం) జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్

**మందమర్రి, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్.**

బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేసి, తెలంగాణ లోని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ



సిపిఐ(యం) ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక సంఘాలు హాజరై తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయాల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగారు గుడ్లు పెడుతున్న సింగరేణి బొగ్గు గనులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు చూస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశంకు పట్టణంలోని మేధావులు, వివిధ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని సింగరేణి పరిరక్షణకు ఆలోచన విధానాలను, సలహాలను, సూచనలను తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో అందించిన సలహాలు సూచనలు ప్రకారం సింగరేణి పరిరక్షణకు కార్యక్రమాల రూపకల్పన చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సహకరించి ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని కాపాడుకునేందుకు మనందరం ఐక్యంగా కలిసి రక్షించుకుంటేనే రేపటి మనకు, మన పిల్లల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని అన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ నుంచి రాగి తీగలు చోరీ

**భైంసా రూరల్,నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వాలేగాం గ్రామంలో మూడు ట్రాన్స్ ఫార్మర్ల



నుంచి రాగి తీగలను అర్ధరాత్రి దొంగిలించారు. మంగళవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లి చూడగా మూడు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కిందపడి ఉన్నాయని, వాటి నుంచి రాగి తీగలను దొంగిలించినట్లు రైతులు తెలిపారు.

### ఏబీవీపీ కార్యకర్తలపై

## దాడి చేసిన వారిని శిక్షించాలి

**భైంసా రూరల్,నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

ఏబీవీపీ కార్యకర్తలపై దాడి చేయించిన బాసర ట్రిపుల్ఐటీ చీఫ్ సెక్యూరిటీ రాకేశ్ పై చర్యలు తీసుకోవాలని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు.సోమవారం ట్రిబుల్ ఐఐఐటీలో విద్యార్థి మరణం పై ప్రశ్నించిన విద్యార్థి సంఘం ఏబీవీపీ నాయకులపై సెక్యూరిటీ సిబ్బంది కర్రలతో దాడి చేయడం బాధాకరమన్నారు.విచక్షణ రహితంగా కర్రలతో దాడికి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



## సర్వే ప్రక్రియలో ప్రతి కుటుంబ వివరాలు నమోదు చేయాలి

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన. కులగణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు



స్పష్టంగా నమోదు చేయాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీరా శ్యాం నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని దేవాపుర్ గ్రామంలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లలో పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. నిర్దేశించిన ఫారంలో ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుండి తప్పనిసరిగా సమాచారాన్ని సేకరించాలన్నారు. అందుబాటులో లేని వారి ఇంటికి మరొకసారి సందర్శించాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని సూచించారు. సర్వే లక్ష్యాన్ని సాధించవలసిన బాధ్యత ఎన్ని ఓటర్ల పై ఉందన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు సర్వే సిబ్బంది ఉన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై,ల్యాండ్ సర్వీసులపై వచ్చిన కేసులను సత్వర న్యాయం జరిపించాలి

**- ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్**

**బెల్లంపల్లి, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ఎస్సి,ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల ల్యాండ్ సర్వీసెస్,మరియు అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్. ఈ సమావేశంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై మరియు ల్యాండ్ సర్వీసులపై వచ్చిన కేసులను సత్వర న్యాయం జరిపించాలని,ప్రతి నెల సమీక్షా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎస్సి,ఎస్టి కమిషన్. ఈ సమావేశంలో జిల్లా పాలనాధికారి ముజమ్మిల్ ఖాన్, జిల్లా ఎస్పీ సునీల్ దత్, మరియు జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నూతన అలుగును ఏర్పాటు చేసి

## రబీ పంటకు నిరందిస్తాం

**- కడెం ప్రాజెక్టు ఈఈ విఠల్**

**కడెం,నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

రైతుల పంటల సాగు కోసం 130 సంవత్సరాల క్రితం కాలువపై నిర్మించిన అలుగును ఇరిగేషన్ అధికారులు జెసిబీ సహాయంతో కూల్చివేసే సమయంలో గ్రామస్తులు అడ్డుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. విషయంలోకి వెళితే నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చని ఎల్లాపూర్ గ్రామ సమీపంలోని కాలువపై నిర్మించిన అలుగును కూల్చివేసి అదే స్థానంలో మళ్లీ నూతనంగా నిర్వహిస్తామని ఇరిగేషన్ అధికారులు జెసిబి సహాయంతో అలుగును కూల్చివేసే సమయంలో నచ్చని ఎల్లాపూర్ గ్రామస్తులు, లింగాపూర్ గ్రామస్తులు అధికారులను అడ్డుకొని వాగ్వాదానికి దిగారు. తమ గ్రామంలోని కాల్వ పై నిర్మించిన అలుగును కూల్చివేస్తే నచ్చని ఎల్లాపూర్ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఘటన స్థలానికి కడెం ప్రాజెక్టు ఈఈ విట్టల్ రాథోడ్ చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి కూల్చివేసిన స్థానంలో మళ్లీ నూతనంగా అలుగులు ఏర్పాటు చేసి రబి పంటకు నీరందిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. →






## నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలో ఫార్మా విలేజ్ భూసేకరణ పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు వెళ్లిన కలెక్టర్ ,ఇతర అధికారులపై గ్రామస్తుల




దాడికి నిరసనగా మంగళవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సైతం దాడికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు, ఎంపిడిఓ అంజత్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, ఆర్ ఐ పవన్ నాయక్ శే వంత, విజయలక్ష్మి, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్య,విద్యలపై వైద్యాధికారుల అవగాహన

**కడెం ,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యాధికారి డాక్టర్ కే శివకుమార్ ఆదేశాల మేరకు ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్ లో వైద్యాధికారులు పలు రోగాలకై



సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా ఇళ్లలో రక్త నమూనాలు సేకరించమని, సేకరించిన అనంతరం ట్రీట్మెంట్ నిర్వహించామన్నారు. అనంతరం డ్రైడే కార్యక్రమం నిర్వహించమని అన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి, ఇంటిలో నివసించే వారికి ఆరోగ్య , విద్య , తదుపరి విషయాలను బోధించడం జరిగిందని తెలిపారు. అసంక్రమణిత వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించామన్నారు. అనంతరం డయేరియాతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి పలు సూచనలు చేశామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ఈ సర్వేలో ముఖ్యమైన ప్రాముఖ్యత ఇచ్చి అవగాహన కల్పించామన్నారు. ఇందులో వైద్యాధికారులు వేణుగోపాల్, మీరాబాయి , సరస్వతి , నారాయణ , పద్మ , పార్వతి, లావణ్య, ఏఎన్ఎం మరియు ఖానాపూర్ మున్సిపల్ సంబంధిత ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని

## సన్మానించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణం స్టేషన్ రోడ్ కాలనీ 23వ వార్డుకు చెందిన ఎక్స్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉద్యోగి సయ్యద్ ఫిరోజ్



షానక్వి కుమారుడు సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్‌కు రాజస్థాన్ రాష్ట్రంలో రాష్ట్ర ఉత్తమ ఎంటెక్ మైనింగ్ ఇంజనీర్ విద్యార్థిగా గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించి విద్యార్థిని శాలువాతో సన్మానించిన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజస్థాన్లో గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందకరమని మీరు ఇంకా ఉన్నత చదువులు చదివి మీ తల్లిదండ్రులకు మరియు బెల్లంపల్లి నియోజకవర్గానికి మన తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రభుత్వం తరఫున నీకు ఎటువంటి సహాయం కావాలన్నా తప్పకుండా మమ్మల్ని సంప్రదిస్తే మీకు తగిన సహాయం చేపిస్తానని ఎమ్మెల్యే తెలియడంతో విద్యార్థి కుటుంబం ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతరి స్వామి టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్, కంకటి శ్రీనివాస్ మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి హరీష్ మరియు తదితర కాంగ్రెస్ నాయకులు విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి అన్నపూర్ణ అన్నదానం



**బెల్లంపల్లి, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 291 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ రోజు 291వ సారి దాతల కోరిక మేరకు దాత కీ.శే. జనగామ సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భార్య జనగామ లక్ష్మి, కుమారులు జనగామ రజిత-సంతోష్ కుమార్, జనగామ ప్రశాంత్-సౌమ్య దంపతులు, కుమార్తె తంగడపల్లి స్వాతి-సంతోష్ దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు.

## బెల్లంపల్లిలో కుక్కల స్వైర విహారం

**- 10 మంది వ్యక్తులపై దాడి**

**బెల్లంపల్లి, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఒక్కరోజే పట్టణంలోని వివిధ కళానీల్లో దాదాపు 10 మంది పై దాడి చేసి గాయ పరిచాయి. దీంతో బాదితులు బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందారు. గత వారం రోజులుగా దాదాపు 50 మందికి పైగా వ్యక్తులను కుక్కలు దాడి చేసిన ఘటనలు ఉన్నాయి. కాలనీల్లో రాత్రి వేళల్లో రోడ్డుపై నడవాలంటే ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌లు వెంటనే స్పందించి కుక్కల నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**



ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందించడంలో ముందుండి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. లిరాష్ట్రంలోని వికారాబాద్‌లి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ భూ సేకరణ ప్రత్యేక అధికారి డి.చంద్రకళ, కలెక్టరేట్ ఎ.ఓ. రాజేశ్వర్, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవలో నిమగ్నమై పని చేసే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై దాడి జరుగడం అమానుషమని, ఉద్యోగ భద్రతపై అధికారులు, ఉద్యోగులు మనోధైర్యం కోల్పోకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చట్టాలను మరింత పటిష్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు టైగర్ జోన్ పై అవగాహన

**జన్నారం, నవంబర్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్ పై మంగళవారం మండల కేంద్రంలో గల టిడిసీ లో జన్నారం బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అటవీ అధికారులు అవగాహన కల్పించారు. జన్నారం రేంజ్ లోని బయోడైవర్సిటీ , సీతాకోకచిలుక, అలాగే వివిధ రకాలైన పక్షుల వివరాలను విద్యార్థులకు వివరించారు. టీడీసీలో ఏర్పాటుచేసిన ఫోటోగ్రాఫ్స్ ను తిలకించారు. డివిజన్ పరిధిలో జరిగిన పనులను విద్యార్థులకు పూసగుచ్చినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, జన్నారం బీట్ ఆఫీసర్లు లాల్ బాయి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారం మాట్లాడితే సహించేదిలేదు

### - డిసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుర్గా భవాని

**కడెం,నవంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులపై దొంగ ప్రేమ చూపుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని బదునం చేయాలని చూస్తే ఊరుకునేదే లేదని డిసిసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గాభవాని హెచ్చరించారు. కడెం మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మీడియాతో మాట్లాడారు బీఆర్ఎస్ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో 8,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందో చూసుకోవచ్చన్నారు. 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కుటుంబ పాలన సాగించిన మీరు నీతులు చెప్తే చూసేవారు నవ్వుతున్నారని కేటీఆర్ పై మండిపడ్డారు. 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వేల ఉద్యోగాలు ఇచ్చాం ఇచ్చిన 6 హామీలను దాదాపుగా అన్ని అమలు చేస్తున్నమన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ఇష్టానుసారంగా బూతులు తిడితే రాష్ట్ర మహిళలు ఊరుకోరు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఓ కలెక్టర్ పై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని భధునం చేయడం మానుకొని ప్రజా సేవకు, రాష్ట్ర అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### -ఆడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి

**వాంకిడి నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వేను ఎలాంటి తప్పిదాలు



లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి నమూనాలో కేటాయించిన అంశాల ప్రకారం స్పష్టంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా సూపర్వైజర్లు పర్యావేక్షించాలని, అలాగే వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట ఎమార్వో రియాజ్ అలీ, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, ఎంపివో ఖాజా అజీజుద్దిన్, తదితరులు ఉన్నారు..

## తేమ శాతన్ని మినహాహించి పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలి

**బోథ్, నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రములోని జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం రైతులు తీసుకొచ్చిన పత్తి పంటను పరిశీలిస్తూన్న సందర్బంలో




తేమ శాతం ఎక్కువుగా తక్కువుగా ఉండడంతో రైతులకి ఆర్థికంగా నష్టపోయేటటువంటి పరిస్థితి ఉందని తేమ శాతన్ని సడలింపు ఇచ్చినట్లయితే రైతులకి కొంతలో కొంతయినా ఆర్థిక తోడ్పాటు లభిస్తుందని, దీనిని వ్యాపారస్తులు దృష్టిలో పెట్టుకుని పత్తి పంటకి తేమ శాతన్ని సడలింపు మినహించి సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నా సందర్బంలో రైతులకు మద్దతుధర దొరికే విదంగా అవకాశం ఉంటుందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగీపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియచేయడం జరిగింది. సిరాపుంజిలోని వర్షపాతం సమతుకంగా ఆదిలాబాద్ లో కురిసిన వర్షానికి సమానంగా ఉంటుందని, ఆసియా ఖండంలోని ఆదిలాబాద్ జిల్లాలో పత్తిపంట నాణ్యత ఉండడం మూలంగా పత్తి పింజా పొడువు కూడా 32 ఎంఎం ఉండడంతో సీసీఐ అధికారులు, ప్రయివేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్న దృశ్యం కనిపిస్తుందని అన్నారు.మన ఆదిలాబాద్ జిల్లాలో నల్లరేగడి భూమి సరూప్యత ఉండడంతో రైతులు మొదటి సారి తీసిన పత్తికి తేమ శాతం అధికంగా ఉంటుంది. సీసీఐ అధికారులు పత్తిలో తేమ శాతన్ని మినహాహించి కొనుగోలు చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో నిన్నటి వరకు సీసీఐ కొనుగోలు చేసిన పత్తి 59704 క్వింటాళ్ళు, రైతుల సంఖ్య 2027 మంది.ప్రయివేట్ వ్యాపారస్తులు పత్తిని కొనుగోలు చేసింది 78510 క్వింటాళ్లను కొనుగోలు చేసింది. రైతుల సంఖ్య 4159 మంది మొత్తం పత్తి పంట మార్కెట్ తీసుకొచ్చింది 1,38,215 క్వింటాళ్ళు. మొత్తం రైతుల సంఖ్య 7086 మంది అంటే సీసీఐ కొనుగోలు చేసిన దానికంటే ప్రయివేట్ వ్యాపారస్తులే పెద్దమొత్తంలో కొనుగోలు చేసారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగీపు బొర్రన్న తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు చంద్రకాంత్, రాములు, అశోక్ భషిర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేంసాగర్ రావు ఎమ్మెల్యే నా? ఇంజనీరా?

### - బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్

**మంచిర్యాల టౌన్,నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలోని అర్చన టెక్స్ చౌరస్తా నుండి మార్కెట్




రోడ్ వైపు మున్సిపల్ అధికారులు ఎలాంటి టెండర్ లేకుండా డీపీఆర్ సిద్ధం అవకముందే బడ్జెట్ కేటాయింవకూడానే డ్రైనేజ్ నిర్మాణం కోసం కందకం తవ్వడాన్ని ఖండిస్తూ మంగళవారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి బిజెపి జిల్లా కార్యక్రమలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యాపారస్తులు ఓటు వేయలేదని ఉద్దేశంతో వ్యాపారస్తుల పై కక్ష తోనే ఉద్దేశపూర్వకంగా వారిని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఇబ్బందిలకు గురి చేస్తున్నారని అన్నారు.గత రెండు నెల నుండి రహదారుల విస్తరణ పేరుతో ఎలాంటి డీపీఆర్ లేకుండా,ప్లాన్ లేకుండా ఇష్టం వచ్చినటు ఎమ్మెల్యే నే ఒక్క ఇంజనీర్ లాగా వ్యవహరిస్తూ స్వయంగా ప్రతి షాప్ ఎంత మేరకు కూలగొట్టలో చెప్పడం కక్ష సాధింపు చర్య అని అన్నారు.అక్రమ కట్టడాలకు బిజెపి కూడా వ్యతిరేకం అని కానీ అభివృద్ధి రోడ్డు విస్తరణ పేరుతో ఎలాంటి ప్రణాళిక లేకుండా కేవలం వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని ఎలాంటి చర్యలు చేపట్టడం సరికాదు అని అన్నారు. మంచిర్యాల పట్టణంలో డంపింగ్ యార్డు, హిందూ స్మశాన వాటిక, రైల్వే ఓవర్ బ్రిడ్జి, గోదావరి పై వంతెన లాంటి అనేక ప్రధాన సమస్యలు ఉన్న అవి పట్టించుకోవడం లేదని అన్నారు.మార్కెట్ రోడ్ లో ఒక్కరు ఇళ్లు కూలగొట్టకుండా హై కోర్ట్ నుండి స్టే తెచ్చుకుంటే వారి ఇంటి ముందు రాత్రికి రాత్రే మున్సిపల్ అధికారులు భారీ కందకాన్ని తవ్వి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎలాంటి టెండర్ లేకుండా డ్రైనేజ్ నిర్మాణం కోసం కందకం తవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మంచిర్యాల అభివృద్ధికి బీజేపీ పార్టీ పూర్తిగా సహకరిస్తుందని కానీ ఒక్క ప్రణాళిక తో ఆస్తి నష్టపోతున్న అందరితో చర్చించి నిర్మాణం తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, గుండా ప్రభాకర్,గడ్డం స్వామి రెడ్డి,బింగి ప్రవీణ్, చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు,మేరేడికొండ శ్రీనివాస్, కాశెట్టి నాగేశ్వర్ రావు,రాకేష్ రెన్వా, ముదాం మల్లేష్,పచ్చ స్వప్న రాణి,దుర్గా ప్రసాద్,గాజుల ప్రభాకర్, చిరంజీవి,పవన్, రాజమౌళి,శివ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

### - నల్ల బాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఎంపిడివో కార్యాలయం సిబ్బంది

**వాంకిడి నవంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

వికారబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి హేయమైన చర్య అని ఎంపిడివో కార్యాలయ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వికారబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో విలేజ్ ఫార్మా కంపెనీ కోసం భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్, ప్రత్యేకాధికారిపై దాడి చేయడం సరికాదన్నారు. ప్రజలకు సేవా చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఖాజా అజీజుద్దిన్, కార్యాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

